ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.01.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో ఈ ఏడాది నేషనల్ క్యాడెట్ కార్ప్స్ -NCC ర్యాలీలో ప్రసంగిస్తారు.
2. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈరోజు నుంచి ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి రానుంది. దేశంలో ఈ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది.
3. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మహా కుంభ మేళాలో పాల్గొనేందుకు ఈరోజు ఉత్తరప్రదేశ్ లోని ప్రయోగరాజ్ ను సందర్శిస్తారు.
4. రైతుల సాధికారత, శ్రేయస్సు కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

----------------------------

**PM NCC RALLY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని కరియప్ప పరేడ్ మైదానంలో ఈ వార్షిక జాతీయ క్యాడెట్ కార్ప్స్ NCC పీఎం ర్యాలీలో ప్రసంగిస్తారు. యువశక్తి వికసిత్ భారత్ అనే ఇతివృతంతో ఈ ఏడాది ఎన్సిసి పీఎం ర్యాలీని నిర్వహిస్తారు . ఈ సందర్భంగా దేశ నిర్మాణంలో ఎన్సిసి నిబంధతను ప్రతిబింబించేలా 800 లకు పైగా క్యాడేట్లచే ఓ సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. కాగా 18 స్నేహపూర్వక

విదేశీ దేశాలకు చెందిన 144 మంది యువ క్యాడేట్లు ఈ ర్యాలీలో  పాల్గొంటారు. దేశవ్యాప్తంగా ఉన్న మేరా యువభారత్, విద్యా మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాలకు చెందిన 650 కు పైగా వాలంటీర్లు కూడా ఈ ర్యాలీలో ప్రత్యేక అతిధులుగా హాజరవుతారు.

**NSD**

**---------------------**

**PREZ R DAY RECEPTION**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న 76వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా రాష్ట్రపతి భవన్ లో ఎట్ హోం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండోనేషియా అధ్యక్షుడు, ప్రబోవో సుబియాంతో, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రదానమంత్రి నరేంద్ర మోదీ పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్బంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులు ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాల లబ్దిదారులతో సంభాషించారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సామాజిక మాద్యమం పోస్టులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన గొప్ప కళాత్మక సాంస్కృతిక కార్యక్రమాలను అతిథులు తిలకించి ఆనందించారని రాష్ట్రపతి అన్నారు.

**NSD**

**-----------------------**

**UTTARAKHAND - UCC**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈరోజు నుంచి ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి రానుంది. దేశంలో ఈ చట్టాన్ని అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది. ఈ చట్టానికి సంబంధించిన నిబంధనల ఆమోదం, అధికారుల శిక్షణతో సహా అన్ని

ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి తెలిపారు. వ్యక్తిగత పౌర చట్టాలను ప్రామాణికరించడం, పౌరులందరికీ సమాన హక్కులు కల్పించడాన్ని యుసిసి లక్ష్యంగా పెట్టుకుంది. యు సి సి కింద కులం, మతం, లింగ వివక్ష చూపే వ్యక్తిగత పౌర విషయాలకు సంబంధించిన చట్టాలలో ఏకరూపతను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని ధామి అన్నారు. కాగా యూసీసీ అమలుకు సంబంధించిన నిబంధనలు, నియమాలను ఇటీవల రాష్ట్ర క్యాబినెట్  ఆమోదించింది. మతంతో సంబంధం లేకుండా షెడ్యూల్డ్ తెగలు మినహా రాష్ట్రంలోని పౌరులందరికీ వివాహం, విడాకులు, వారసత్వం ఒకే విధమైన సమానమైన నిబంధనలను అమలు చేసేందుకు యుసిసి తోడ్పడుతుంది . కాగా వివాహాలు, సహజీవన సంబంధాల నమోదును ఈ చట్టం తప్పనిసరి చేస్తుంది.

**NSD**

----------------------

**GOYAL-OMAN**

ఓమన్ మస్కట్ లో ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు జరిగే 11వ జాయింట్ కమిషన్ మీటింగ్ కు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ హాజరవుతారు. ఈ పర్యటన సందర్భంగా పియూష్ గోయల్, ఓమన్ వాణిజ్య పరిశ్రమల మంత్రి కైస్ బిన్ మహమ్మద్ బిన్ మూసా అల్ యూసఫ్ తో సమావేశమవుతారు. వాణిజ్యం, పెట్టుబడులు, ప్రపంచ ఆర్థిక స్థితిగతుల గురించి గోయల్ చర్చిస్తారు. ఇరు దేశాల మధ్య వ్యాపార పెట్టుబడుల బలోపేతం గురించి కూడా చర్చిస్తామని మంత్రి వెల్లడించారు.

**NSD**

------------------------

**AMIT SHAH-PRAYAGRAJ**

కేంద్ర హోమ్ హోం మంత్రి అమిత్ షా మహా కుంభమేళాలో పాల్గొనేందుకు ఈరోజు ఉత్తరప్రదేశ్ లోని ప్రయోగరాజ్ ను సందర్శిస్తారు. గంగా, యమునా, సరస్వతి నదుల సంగమమైన త్రివేణి  సంగమం పవిత్ర జలాల్లో అమిత్ షా పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఈ సందర్భంగా శంకరాచార్యులతో సహా పూరి, ద్వారాకకు చెందిన అనేక మంది సాధువులను కూడా హోం మంత్రి కలుసుకుంటారు.

**NSD**

------------------------

**MAHAKUMBH - WOMEN EMPOWERMENT**

ప్రయాగ్ రాజ్ లోని మహాకుంభమేళా వివిధ కార్యక్రమాలతో మహిళల సాధికారతను ప్రోత్సహించేందుకు ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోంది. అనేక సంస్థలు, ఎన్జీవోలు,  మహిళలకు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు ఈ కుంభమేళా ఓ వేదికగా నిలిచింది. మహిళా సాధికారత దిశగా మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించేందుకు అనేక ఫెవిలియన్లు కూడా ఏర్పాటు చేశారు. మహిళల హక్కులను పరిరక్షించే చట్టాలపై అవగాహన కల్పించేందుకు జాతీయ మహిళా కమిషన్ ఒక ఫెవిలియన్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ కు చెందిన శివంగి శుక్లా ఆకాశవాణితో మాట్లాడుతూ.... మహిళల హక్కుల పై కమిషన్ అవగాహన కల్పిస్తోందని, న్యాయ సలహాలు అందిస్తోందని అన్నారు. జమ్ము కాశ్మీర్ కు చెందిన ఆసియా ఖాన్ అనే కళాకారిణి ఆకాశవాణితో మాట్లాడుతూ.. మహా కుంభమేళ తన ఉత్పత్తులను ప్రదర్శించే అవకాశం కల్పించిందని అన్నారు. కాగా స్థానిక గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు తమ సంప్రదాయ హస్తకళలు, వస్త్రాలు, సేంద్రియ ఉత్పత్తులను విక్రయించేందుకు స్టాల్లను ఏర్పాటు చేశారు.

**NSD**

------------------------

**MAHAKUMBH-NO VEHICLE ZONE**

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రయాగ్ రాజ్ లోని మహా కుంభమేళా ప్రాంతాన్ని ఈరోజు నుంచి నో  వెహికల్ జోన్ గా ప్రకటించింది. ఈనెల 29వ తేదీన మౌని అమావాస్య రోజున భారీగా తరలివచ్చే భక్తుల రద్దీని సజావుగా నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. జనసంద్రతను పర్యవేక్షించడానికి ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ అండ్ కమాండ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా ఎక్కువ జనసాంద్రత గల ప్రాంతంలో అత్యవసర పరిస్థితుల దృష్ట్యా సత్వర స్పందన బృందాలను కూడా మోహరించారు.

**NSD**

-------------------

**DELHI BJP- AAP VIDEO**

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాత అధికారిక నివాసానికి సంబంధించిన వీడియోను ఢిల్లీ బిజెపి విడుదల చేసింది. సామాజిక మాధ్యమం ద్వారా బిజెపి ఈ వీడియోని విడుదల చేస్తూ.. వీడియోలో చూపిన నివాసంలో  అత్యంత ఖరీదైన, విలాసవంతమైన వస్తువుల ధరల గురించి ప్రజలకు తెలియజేసింది.

**NSD**

---------------------

**SHIVRAJ - FARMERS**

రైతుల సాధికారత, శ్రేయస్సు కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉద్ఘటించారు. న్యూఢిల్లీలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించిన రైతులతో మంత్రి సంభాషించారు. ఆధునిక వ్యవసాయ విధానాల

ప్రాముఖ్యతను చౌహాన్ ప్రముఖంగా ప్రస్తావించారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించడం, మధ్యవర్తుల పాత్రను తగ్గించి రైతులకు ఎక్కువ లాభాలు అందించే అంశాల అమలుపై చౌహాన్ రైతులకు వివరించారు.

**NSD**

------------------------

**FOREIGN SECRETARY-BEIJING**

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బీజింగ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చైనా అధికారులతో చర్చలు జరుపుతారు. భారత్, చైనా దేశాల మధ్య విదేశీ కార్యదర్శుల సమావేశానికి విక్రమ్ మిస్రీ హాజరవుతారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. కాగా లద్దాక్ సైనిక ప్రతిష్టంభనతో నాలుగు సంవత్సరాల పాటు నిలిచిపోయిన సంబంధాల తర్వాత ఇరు దేశాల అగ్ర నాయకులు, అధికారుల మధ్య వరుసగా సమావేశాలు జరుగుతున్నాయి.

**NSD**

------------------------

**KERALA-DROWNED**

కేరళ, kozikode తిక్కోడి బీచ్ లో బలమైన అలల తాకిడితో నిన్న సాయంత్రం నలుగురు వ్యక్తులు నీటిలో మునిగి మరణించారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వయనాడ్ జిల్లా కల్పిటకు చెందిన ఈ ఐదుగురు వ్యక్తులు సముద్రంలోకి

వెళ్లినప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. స్థానికులు, మత్స్యకారులు వారిని నీటి నుంచి బయటికి తీసుకొచ్చారు. ఈ ఘటనలో రక్షించిన ఓ మహిళను ఆసుపత్రికి తరలించారు. కాగా వీరు కల్పిట్టలోని స్థానిక వ్యాయామశాల సిబ్బందిగా గుర్తించారు.

**NSD**

---------------------

**CRICKET - U-19 WOMEN**

కౌలాలంపూర్ బేయుమస్ ఓవల్ మైదానంలో నిన్న భారత్, బంగ్లాదేశ్ ల మధ్య జరిగిన ఐసిసి అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ పోటీలో భారత్ 8 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ పై విజయం సాధించి సెమీఫైనల్స్ లోకి దూసుకెళ్లింది. టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకుని బంగ్లాదేశ్ ను 64 పరుగులకు ఆలౌట్ చేసింది. బంగ్లాదేశ్ కెప్టెన్ సుమయ్య అక్తర్ 21 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. భారత తరఫున వైష్ణవి శర్మ 3 వికెట్లు పడగొట్టింది. కాగా భారత్ కేవలం 7.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి విజయాన్ని సాధించింది.

**NSD**

------------------------------

**Unified Pension Scheme**

ఏకీకృత పింఛను పథకం యూపీఎస్ అమల్లోకి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన వెలువరించింది. గత సంవత్సరం ఆగస్ట్ మాసంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జాతీయ పెన్షన్ పథకంలో భాగంగా యూపీఎస్ ను ప్రవేశపెట్టింది. కాగా ఈ పథకం ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి

రానున్నట్లు ప్రభుత్వం తెలిపింది. జాతీయ పెన్షన్ పథకం ఎన్ పి ఎస్ లో యుపిఎస్ ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పథకం వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ప్రస్తుత, భవిష్య ఉద్యోగులు యుపిఎస్ తో కూడిన లేక యుపిఎస్ లేని ఎన్పీఎస్ పథకాన్ని ఎంచుకునే వీలు ఉంటుంది.

**NSD**

------------------------

**SHUKLA MP-I 27.01.2025**

**MAHAKUMBH-NO VEHICLE ZONE**

Uttar Pradesh government has declared the entire Maha Kumbh Mela area in Prayagraj as no-vehicle zone from today. The decision have been taken to ensure smooth management of the massive crowds expected on Mauni Amavasya on 29th January. The Integrated Control and Command Center has been activated to monitor crowd density and ensure that no excessive gathering takes place at Sangam Nose. Quick-response teams have been deployed in high-density areas to handle emergencies.

**CB/DIPENDRA/AMAN/MAIL/0500**

**JEETENDRA:AK NP-1 26.01.2025**

**DELHI BJP- AAP VIDEO**

Delhi BJP has released a video of Aam Aadmi Party (AAP) national convenor and former Chief Minister Arvind Kejriwal's old official residence. Sharing the video on social media the party made public the prices of many expensive and luxurious items shown in the video.

**<><><>SUMIT/0006HRS**

**SHUKLA MP-I**
**27.01.2025**
**PM NCC RALLY**

Prime Minister Narendra Modi will address the annual National Cadet Corps (NCC) PM Rally at the Cariappa Parade Ground in New Delhi today. The theme for this year's NCC PM Rally will be 'Yuva Shakti, Viksit Bharat'. During the event, a cultural programme by more than 800 cadets will be performed, showcasing commitment of NCC towards nation building. Further, the Rally will also witness participation by 144 young cadets from 18 friendly foreign countries.

Besides, more than 650 volunteers from Mera Yuva Bharat, Education Ministry and Tribal Affairs from across the nation will also attend the Rally as special guests.

**CB/BHANU/0410**

**SHUKLA MP-I**
**27.01.2025**

**AMIT SHAH-PRAYAGRAJ**

Union Home Minister Amit Shah will visit Prayagraj in Uttar Pradesh today to participate in the Maha Kumbh. Mr Shah will also take a holy dip in the sacred waters of the Triveni Sangam, the confluence of the rivers Ganga, Yamuna, and Saraswati. The Home Minister is expected to meet several saints including Shankaracharya, Puri and Shankaracharya, Dwarka.

**CB/NET/0356**

**SHUKLA MP-I**
**27.01.2025**
**SHIVRAJ - FARMERS**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan has emphasized that the central government is making every possible effort for the empowerment and prosperity of farmers. He said this while interacting with the farmers specially invited by the government on the occasion of the 76th Republic Day in New Delhi. Mr Chouhan highlighted the importance of modern agricultural techniques and said that technology is being used to address farmers' issues. The Minister stressed

the implementation of the Farm to Consumer Model, whose objective is to enable farmers to directly sell their produce to consumers, reducing the role of intermediaries and ensuring maximum profits for farmers.

**CB/SUMIT/0400**

**SHUKLA::CR MP-I**
**27.01.2025**

**KERALA-DROWNED**

In Kerala, four persons including two women drowned after they were swept away by strong waves off Thikkodi beach in Kozhikode last evening. The mishap took place when five persons, part of a group from Kalpetta in Wayanad district, ventured into the sea. Local people and fishermen pulled them out of water, but the lives of four could not be saved. One woman, who was rescued, has been admitted to a hospital. The group, comprising 26 persons, were members and staff of a local gym in Kalpetta, and had visited the beach on a leisure trip.

**RAJ MOHAN/ KOCHI/MAIL/0452**

**SHUKLA MP-I**
**27.01.2025**

**MAHAKUMBH - WOMEN EMPOWERMENT**

The Mahakumbh in Prayagraj has become a significant platform for promoting women's empowerment through various initiatives and events. Our Correspondent reports that several organizations and NGOs have provided platform to womens to showcase their products.

**(V/C- AMAN/DIPENDRA)**

***The massive Gathering in Mahakumbh is not just a celebration of Faith but also a platform for social change. Under the Motto of Women Empowerment, several Pavilions have been setup to advocate Women Rights. National Commission for women has setup a pavilion to create awareness about laws protecting women's rights. Talking to Akashvani News, Shivangi Shukla of NCW said that the commission is spreading awareness about the women rights and providing legal advice.***

**(BYTE- SHIVANGI SHUKLA)**

**CB/DIPENDRA/AMAN/0346**

**SHUKLA MP-II 27.01.25**

**CRICKET - U-19 WOMEN**

In the ICC Under-19 Women’s T20 World Cup, India stormed into the semi-finals with a commanding 8 wicket win over Bangladesh at Bayuemas Oval Stadium in Kuala Lumpur yesterday. After being invited to bat first, Bangladesh managed to score 64 runs at the loss of 8 wickets in stipulated 20 overs. Captain Sumaiya Akhter top-scored with an unbeaten 21. For India, Vaishnavi Sharma bagged 3 wickets. In response to this, India chased the target in just 7.1 overs with Trisha’s quickfire 40 off 31 balls, laced with eight boundaries.

With a semifinal spot secured, India will face Scotland in their final Super Six match at the same venue tomorrow.

**CHIRAG/CB/0516**

**JEETENDRA NP-I 26.01.2025**

**FOREIGN SECRETARY-BEIJING**

Foreign Secretary Vikram Misri arrived in Beijing for a two-day visit today during which he will hold talks with Chinese officials, in the second such high-profile visit from India to China in less than one-and-a-half months. The visit of Foreign Secretary Vikram Misri, who was also the former Ambassador to China, is taking place on Republic Day ahead of the celebrations of China's Spring Festival and the Chinese New Year, beginning on January 29, during which the country will officially shut down for a week.The Ministry of External Affairs on Thursday said that Foreign Secretary Misri will be visiting Beijing on January 26 and 27 for a meeting of the Foreign Secretary-Vice Minister mechanism between India and China. On Friday, China welcomed Misri's visit and sounded positive about its outcome, saying the development followed a series of interactions between top leaders and officials from both countries after over four years of stalled ties over the Ladakh military standoff.

**NET/2328HRS**

**SANJIO EP-I**
**26.01.2025**

**PREZ R DAY RECEPTION**

President Droupadi Murmu hosted 'At Home' reception at Rashtrapati Bhavan on the occasion of the 76th Republic Day today. President of

Indonesia Prabowo Subianto, Vice President Jagdeep Dhankhar and Prime Minister Narendra Modi and other dignitaries attended the reception. In a social media post, President Droupadi Murmu said that apart from the important dignitaries, many eminent citizens who have made remarkable contributions in different fields shared space with the beneficiaries of various developmental programmes of the Government. The President said that the guests enjoyed the vibrant artistic and cultural elements that were displayed during the event.

**<<<>>> BHANU/2007**

**SHUKLA MP-I**

**27.01.2025**

**UTTARAKHAND - UCC**

The Uniform Civil Code (UCC) will come to force in Uttarakhand from today, making it the first state to implement such a law. Chief Minister Pushkar Singh Dhami said that all preparations, including rule approval and official training, are complete. UCC aims to standardize personal civil laws, ensuring equal rights for all citizens. Mr Dhami said, under the UCC, an attempt has been made to bring uniformity in all laws related to personal civil matters that discriminate on the basis of caste, religion and gender. Implementation of UCC was a major commitment of the BJP in the run-up to the 2022 assembly polls in Uttarakhand which saw the party storm to power for a second consecutive term. The state cabinet recently approved the rules and regulations for UCC's implementation and authorised the chief minister to decide a date for it. The UCC seeks to establish a uniform and equal set of rules on marriage, divorce, succession, and inheritance for all citizens in the state, except the scheduled tribes, irrespective of religion. It makes registration of all marriages and live-in relationships mandatory.

**Various Sources/0445**